పండుటాకులు.. పడిగాపులు

- రెండో రోజూ పింఛన్‌దారులకు తప్పని తిప్పలు
- సచివాలయాల వద్ద బారులు తీరిన వృద్ధులు, దివ్యాంగులు
- గంటల తరబడి క్యూ లైన్‌లో నిల్చుని పింఛన్ అందుకున్న వైనం

లక్కిరెడ్డిపల్లె : పెన్షన్ల కోసం పండుటాకులకు సచివాలయాల వద్ద పడిగాపులు తప్పలేదు. చంద్రబాబు పుణ్యమా అని వలంటీర్లపై ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేయించడంతోనే మాకు ఈ దుస్థితి వచ్చిందని పండుటాకులు బోరున విలపిస్తున్నారు. రెండు రోజులుగా సచివాలయాల వద్ద పెన్షన్ కోసం పడుగాపులు తప్పడం లేదని పలువురు వృద్ధులు, దివ్యాంగులు వాపోతున్నారు.

పింఛన్‌దారుల వెతలు

చిన్నమండెం : వలంటీర్లకు పింఛన్లు పంపిణీ చేసే బాధ్యత నుంచి చంద్రబాబునాయుడు కుటిల రాజకీయంతో తొలగించడంతో పండుటాకులకు వెతలు తప్పడం లేదు. మండుటెండలో నడుచుకుంటూ సచివాలయం వద్దకు వచ్చి వేచిచూసి పింఛన్ నగదును తీసుకెళ్లాల్సిన దౌర్భాగ్యం వచ్చిందని పలువురు లబ్ధిదారులు వాపోయారు. ప్రతి నెలా 1వ తేదీనే ఠంచన్‌గా తలుపుతట్టి వలంటీర్లు పింఛన్ అందజేసేవారని, చంద్రబాబు ఈసీ ఫిర్యాదుతో ఈ బాధలు తప్పడం లేదంటు మండిపడుతున్నారు.

ఓబులవారిపల్లెలో..

ఓబులవారిపల్లె : మండలంలో పింఛన్ల కోసం గురువారం వృద్ధులు, దివ్యాంగులు సచివాలయాల వద్ద రెండోరోజు ఇబ్బందులు పడ్డారు. ఎండ వేడిమి అధికంగా ఉండటంతో కొర్లకుంట గ్రామానికి చెందిన చవ్వాకు తులసమ్మ బుధవారం రాత్రి ఇంటికి వస్తుండగా స్పృహ తప్పి కిందపడటంతో చేయి విరిగింది. ఆమెకు రైల్వేకోడూరు ఆసుపత్రిలో చికిత్స చేయిస్తున్నారు. గురువారం కూడా భానుడి భగభగలు కొనసాగుతుండటంతో వృద్ధులు పింఛన్ కోసం సచివాలయాల వద్ద ఇబ్బందులు పడ్డారు. ఏపీటీడీసీ డైరెక్టర్ వత్తలూరు సాయికిషోర్ రెడ్డి సచివాలయాల వద్ద వృద్ధులను పరామర్శించి వారికి తాగునీరు, తిరుగు ప్రయాణానికి ఆటో వసతి కల్పించారు. ఈ సందర్భంగా వత్తలూరు సాయికిషోర్ రెడ్డి మాట్లాడుతూ అవ్వా, తాతలు, వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు సీఎం జగనన్న పాలనలో ఇంటి వద్దే పింఛన్ తీసుకున్నారని, చంద్రబాబు నాయుడు, దత్త పుత్రుడు పవన్ కల్యాణ్ కారణంగా ఎన్నికల కమిషన్ ఆంక్షలు విధించడంతో అవ్వాతాతలు పడరాని పాట్లు పడుతున్నారన్నారు. చంద్రబాబుకు రాష్ట్రంలో ప్రజలు సుఖసంతోషాలతో ఉండటం ఓర్వలేక అనేక కుతంత్రాలు చేస్తున్నారని విమర్శించారు. ఈ విషయాన్ని పింఛన్‌దారులకు క్లుప్తంగా వివరించారు. వచ్చే ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డిని రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని, మళ్లీ వలంటీర్లు ద్వారా ఇంటివద్దకే తెల్లవారకముందే పింఛన్లు అందుతాయని, రాష్ట్రంలో అన్ని సంక్షేమ పథకాలు కొనసాగుతాయన్నారు. కార్యక్రమంలో మండల కో–ఆప్షన్ మెంబర్ షేక్ మౌలానా, వైఎస్సార్‌సీపీ నాయకులు గోపాల్ రెడ్డి, గడ్డం వెంకటేష్, సుకుమార్, తదితరులు పాల్గొన్నారు.

పింఛన్‌కు ఎలా తీసుకెళ్లాలి

చిట్వేలి : చినప్పటి నుంచి బుద్ధి మాంద్యంతో బాధపడుతున్న తన కుమారుడిని పింఛన్ కోసం సచివాలయానికి ఎలా తీసుకెళ్లాలని షేక్ అబ్దుల్లా తల్లి షాకీరా ఆవేదన వ్యక్తం చేశారు. గత నెల వరకు వలంటీర్ ఇంటికి వచ్చి వేలిముద్రలు తీసుకొని పింఛన్ ఇచ్చేవారు, ప్రస్తుతం పింఛన్ కోసం ఇంత ఎండలో సచివాలయానికి వెళ్లాలంటే భయంగా ఉందని షాకీరా ఆందోళన వ్యక్తం చేశారు. పింఛన్‌దారులకు ఇలాంటి దుస్థితి తెచ్చిన వారికి మా ఉసురు తగలకపోదని శాపనార్థాలు పెట్టారు.

పుల్లంపేటలో..

పుల్లంపేట : పింఛన్ కోసం వృద్ధులు నానా ఇబ్బందులు పడుతున్నారు. గతంలో వలంటీర్లు ద్వారా ఇంటి వద్దనే పింఛన్ పంపిణీ చేసేవారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్, పురందేశ్వరి పుణ్యమా అంటూ వలంటీర్ల వ్యవస్థను పక్కన పెట్టి సచివాలయ సిబ్బంది ద్వారా పింఛన్లు పంపిణీ చేస్తున్నారు. దీంతో అవ్వాతాతలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గురువారం సచివాలయ సిబ్బంది ద్వారా పింఛన్ పంపిణీ చేశారు.

రాయచోటిలో..

రాయచోటి టౌన్ : అయ్యా.. శీనయ్యా.. మాకేందయ్యా ఈ తిప్పలు.. నిన్నా వచ్చాం... ఈ రోజు వచ్చాం. ఎండలేమో మండిపోతున్నాయి. లెక్కేమో ఇస్తామంటున్నారే కానీ ఇప్పటి వరకు ఇయ్యలేదంటూ వృద్ధులు, వితంతవులు, దివ్యాంగులు, మానసిక దివ్యాంగులు తమ బాధను వ్యక్తం చేశారు. బుధవారం నుంచి ఎన్నికల కమిషన్ ఆదేశాలతో గ్రామ సచివాలయాల వద్ద పెన్షన్‌లు పంపిణీ చేస్తున్నారు. అక్కడికి అందరినీ రమ్మని చెప్పడంతో కనీసం ఒక కిలోమీటర్ నుంచి మూడు కిలోమీటర్ల దూరం నుంచి తెల్లవారగానే చేరుకొంటున్నారు. అయితే సచివాలయాల వద్ద నిలువ నీడ లేనివే ఎక్కువ ఉన్నాయి. ఒక వేళ ఉన్నా పది నుంచి ఇరవై మందికి మాత్రమే నీడనిచ్చేవి ఉన్నాయి. దీంతో సచివాలయ సిబ్బంది వారి ఆధార్ కార్డులు ఒక చోట వేసి వరుస క్రమంలో పిలిచి వారికి పెన్షన్ ఇస్తున్నారు. అయితే మధ్య మధ్యలో మానసిక దివ్యాంగులు, నడవలేని వారు పూర్తిగా మంచానికే పరిమితం అయిన వారు వచ్చినప్పుడు కాస్త సడలించి వారికి ముందుగా ఇస్తున్నారు. దీంతో ముందుగా వచ్చిన వారు కోపగించుకొంటున్నారు. ఈ క్రమంలో చెన్నముక్కపల్లె గ్రామ సచివాలయం వద్ద పింఛన్‌దారులు గోడల కింద కూర్చొని ఉన్నారు. ఇదే సమయంలో ఏపీఐఐసీ డైరెక్టర్ వెళుతూ వారికి కనిపించారు. వెంటనే అక్కడ పెన్షన్ కోసం ఎదురు చూస్తున్న వారు వచ్చి ఆయన దగ్గర మొరపెట్టుకున్నారు. అయ్యా.. శీనయ్యా.. మాకేందయ్యా ఈ వయస్సులో చంద్రబాబు నాయుడు ఇన్ని కష్టాలు పెట్టాడు. ఆయనకు మాపై అంత కక్ష ఎందుకో సామి అంటూ తమ మనస్సులోని ఆవేదన ఆయన దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే ఆయన స్పందిస్తూ ఎన్నికల కమిషన్ ఆదేశాలు అందరం పాటించాల్సిందేనని చెప్పారు. ఏమి చేయమంటారు చెప్పండి చంద్రబాబు నాయుడు తన మనుష్యులతో నిమ్మగడ్డ రమేష్‌కుమార్‌తో కోర్టుకు వెళ్లి ఇలాంటి తీర్పులు తీసుకురావడంతో మీకు కష్టాలు వచ్చాయని పింఛన్‌దారులకు తెలియజేశారు. అయితే అక్కడ ఉన్న వృద్ధుల కోసం మంచి నీరు ఏర్పాటు చేయించారు.

సంబేపల్లెలో..

సంబేపల్లె : వలంటీర్ వ్యవస్థ ద్వార ప్రతి నెలా ఒకటో తేదీనే ఇంటి వద్ద పింఛన్ తీసుకొనే దివ్యాంగులు, వితంతువులు, వృద్ధులు నేడు పడరాని పాట్లు పడుతున్నారు. ఎన్నికల నేపథ్యంలో టీడీపీ నేతల రాజకీయ కుట్ర వారి పాలిట శాపంగా మారింది. తన అనుకూల వ్యక్తుల ద్వార ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయించి వలంటీర్ల ద్వార పింఛన్లు అందకుండా అడ్డుకున్నారు. ఈ క్రమంలోనే గురువారం ఉదయం నుంచే ఆయా గ్రామాల సచివాలయాల వద్ద పింఛన్‌దారులు క్యూ కట్టారు. చంద్రబాబు వల్లే తమకు ఈ కష్టాలు వచ్చాయని శాపనార్థాలు పెట్టారు.

గాలివీడు మండలంలో..

గాలివీడు : మండలంలో పింఛన్‌దారుల అగచాట్లు వర్ణనాతీతంగా ఉన్నాయి. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో 57 నెలల పాటు ఇంటి వద్దనే పింఛన్ అందుకున్న అవ్వాతాతలు, వితంతువులు, దివ్యాంగులు ఇప్పుడు చంద్రబాబు రాజకీయాల కారణంగా అవస్థలు ఎదుర్కొంటున్నారు. మండుటెండలో నిలుచుని పింఛన్లు అందుకోవడానికి బారులు తీరారు. తమకు ఇంత కష్టం వస్తుందని ఎన్నడూ ఊహించలేదని పింఛన్ లబ్ధిదారులు వాపోయారు.


సంబేపల్లె మండలం శెట్టిపల్లె సచివాలయంలో పింఛన్ల కోసం క్యూలైన్‌ల్లో వేచివున్న లబ్ధిదారులు


గాలివీడు మండలం నూలివీడులో ఇతరుల సహాయంతో పెన్షన్ కోసం వెళ్తున్న దివ్యాంగురాలు


చిన్నమండెం: మండుటెండలో పింఛన్ కోసం వెళ్తున్న వృద్ధ మహిళలు


రాయచోటి టౌన్: తమ బాధను ఏపీఐఐసీ డైరెక్టర్‌కు వెలిబుచ్చుకుంటున్న వృద్ధులు


రాయచోటి టౌన్: పెన్షన్‌ల కోసం సచివాలయం వద్ద ఎదురుచూస్తున్న వృద్ధులు


ఓబులవారిపల్లె: పింఛన్ కోసం వెళ్తున్న వృద్ధురాలికి సహకారం అందిస్తున్న సాయికిషోర్‌రెడ్డి బృందం


పుల్లంపేట: రంగంపల్లె సచివాలయంలో పింఛన్ల కోసం క్యూ లైన్‌లో పింఛన్‌దారులు

క్లుప్తంగా

వైభవంగా గంగమ్మ జాతర


ప్రత్యేక అలంకరణలో నడివీధి గంగమ్మ

ఒంటిమిట్ట : మండల కేంద్రమైన ఒంటిమిట్టలో గంగమ్మ జాతరను వైభవంగా నిర్వహించారు. గురువారం తెల్లవారుజామున అర్చకులు ఏకలేశ్వరం గురుస్వామి అమ్మవారికి పంచామృతాలతో అభిషేకం, పసుపు కుంకుమతో అర్చనలు నిర్వహించి అమ్మవారిని ప్రతిష్ట చేశారు. ముందు రోజు ఆసాదుల కథలతో నడివీధి గంగమ్మతల్లిని ఆనందింపజేశారు. గురువారం తెల్లవారుజాము నుంచి అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది.

గంగమ్మకు ప్రత్యేక పూజలు

ఓబులవారిపల్లె : కొర్లకుంట గ్రామంలోని గంగమ్మ గుడిలో గురువారం ఏపీటీడీసీ డైరెక్టర్ వత్తలూరు సాయికిషోర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఏడాది ఉగాది సందర్భంగా గంగమ్మకు జాతర నిర్వహించడం ఆనవాయితీ. ఈ ఏడాది కూడా ఉగాది పండుగకు అమ్మవారి జాతరను ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రోహిణీకుమార్‌రెడ్డి, సర్పంచ్ సావిత్రమ్మ, నాయకులు ముక్కా చెంగల్‌రెడ్డి, సిద్దారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, గోపాల్‌రెడ్డి, రవీంద్రారెడ్డి, నరసారెడ్డి, గడ్డం వెంకటేష్, మారే సుకుమార్ పాల్గొన్నారు.

ఎల్లమ్మకు ఘనంగా ముద్దల వేడుక


అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు

రాజంపేట టౌన్ : మండలంలోని బ్రాహ్మణపల్లె గ్రామంలో ఆ గ్రామ ప్రజలు గురువారం ఎల్లమ్మకు ముద్దల వేడుకను ఘనంగా నిర్వహించారు. వేకువజాము నుంచే భక్తులు పెద్దఎత్తున పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారికి మహిళలు పొంగల్లు పెట్టి మొక్కులు తీర్చుకున్నారు. అలాగే ఎల్లమ్మకు చీరెను సమర్పించి వరపడ్డారు. ముద్దల వేడుకలో పాల్గొనేందుకు భక్తులు పెద్దఎత్తున తరలి రావడంతో గ్రామంలో సందడి వాతావరణం సంతరించుకుంది.

విద్యార్థులకు అతిథి భోజనం

పుల్లంపేట : మండల పరిధిలోని దళవాయిపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న ఎస్.వి.రమణ 12వ వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో చదువుతున్న 80 మంది విద్యార్థులకు అతిథి భోజనం వడ్డించారు. ప్రతి ఏడాది పిల్లలతో కలిసి వివాహ వార్షికోత్సవ వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు చక్రాధర్ రావు, నాగా తిరుమల రావు, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ల రాజీనామాలు

చిన్నమండెం : మండలం వ్యాప్తంగా వలంటీర్ల రాజీనామాలు కొనసాగుతున్నాయి. బుధవారం 19 మంది రాజీనామాలు చేయగా గురువారం 16 మంది వలంటీర్లు తమ వ్యక్తిగత కారణాలతో రాజీనామాలు చేశారు. ఇందుకు సంబంధించిన రాజీనామా పత్రాలను ఎంపీడీఓ రామకృష్ణకు సమర్పించారు. చిన్నమండెం గ్రామ పంచాయతీలో నలుగురు, బోరెడ్డిగారిపల్లె, చిన్నర్సుపల్లె గ్రామ పంచాయతీలకు చెందిన వాలంటీర్లు రాజీనామాలు చేశారు.

నవోదయ, సైనిక్ స్కూల్స్‌కు విద్యార్థి ఎంపిక

రాజంపేట టౌన్ : మండలంలోని జి.వడ్డిపల్లె ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న మోక్షానందస్ నవోదయ, కోరకండ సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షల్లో సత్తా చాటాడు. ఆయా పాఠశాలలకు చెందిన ప్రవేశ పరీక్షల్లో మోక్షానంద్ ఉత్తీర్ణుడై ప్రవేశాలకు అర్హత సాధించినట్లు పాఠశాల హెచ్‌ఎం మురళీమనోహర్ తెలిపారు. నవోదయ, కోరకండ సైనిక్ స్కూల్స్‌లో ప్రవేశానికి ఎంపికైన మోక్షానంద్‌ను గురువారం పాఠశాల హెచ్‌ఎం ఘనంగా సత్కరించారు.

టిప్పర్ డ్రైవర్ ఎమ్మెల్యే కాకూడదా?

చిట్వేలి : టిప్పర్ డ్రైవర్ ఎమ్మెల్యే కాకూడదా అంటూ వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ఎస్సీ విభాగం జనరల్ సెక్రటరీ లింగం లక్ష్మీకర్ చంద్రబాబును ప్రశ్నించారు. గురువారం ఆయన చిట్వేలిలో విలేకరులతో మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ సామాన్యుల పార్టీ అని పేర్కొన్నారు. శింగనమల అసెంబ్లీ అభ్యర్థిగా ఒక టిప్పర్ డ్రైవర్‌ను నిలుచో పెట్టామన్నారు. దీన్ని సహించలేని బాబు ఆయన ఎంపికను హేళన చేయడం చంద్రబాబు దిగజారుడుతనమేనన్నారు. ఒక దళిత టిప్పర్ డ్రైవర్‌ను అభ్యర్థిగా పోటీ చేయడాన్ని సహించలేక వీరాంజనేయులును కించపరిచేలా వ్యాఖ్యానించడం ప్రజాస్వామ్య వ్యవస్థలో సహించరానిదన్నారు. రాబోయే ఎన్నికల్లో డ్రైవర్లు, దళితులు ప్రతిపక్ష నేతకు తగిన గుణపాఠం చెబుతారని చెప్పడం ఖాయమని తెలియజేశారు.

వైఎస్సార్‌సీపీతోనే అన్ని వర్గాలకు న్యాయం

ఇంటింటి ఎన్నికల ప్రచారంలో ఆకేపాటి తనయుడు భరత్‌రెడ్డి


ఎన్నికల ప్రచారంలో భరత్‌రెడ్డి, నాయకులు

సిద్దవటం : అన్ని వర్గాలకు సమన్యాయం వైఎస్సార్‌సీపీతోనే సాధ్యమని వైఎస్‌ఆర్‌సీపీ రాజంపేట నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి తనయుడు ఆకేపాటి భరత్‌రెడ్డి అన్నారు. సిద్దవటం మండలంలోని మహబూబ్ నగర్ గ్రామంలో గురువారం స్థానిక నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో ఇంటింటికి తిరిగి కరపత్రాలను అందజేస్తూ వైఎస్సార్‌సీపీ తరపున ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న ఆకేపాటి అమర్‌నాథరెడ్డిని, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పి.మిథున్‌రెడ్డిల ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో చంద్రబాబునాయుడు జిమ్మిక్కులు చేస్తున్నారని, ఆయన మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. సంక్షేమ పథకాల అమలులో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్న వలంటీర్లు ఉంటే జనం తన పార్టీకి ఓట్లు వేయరని భావించి చంద్రబాబు కుట్రలకు తెరతీశారని చెప్పారు. కార్యక్రమంలో వైఎస్‌ఆర్‌సీపీ మండల కన్వీనర్ నీలకంఠారెడ్డి, యూత్ కన్వీనర్ వావిళ్ల శ్రీనివాసులరెడ్డి, జిల్లా నాయకులు జ్యోతి వెంకటసుబ్బారెడ్డి, వల్లిచాన్, నాయూబ్ రసూల్, ఎంపీటీసీ సభ్యులు దేరింగుల శివయ్య, చంద్రశేఖర్‌రెడ్డి, జానకిరామయ్య, మేకపాటి సుబ్బారెడ్డి, అరవ నారాయణరెడ్డి, చేపూరి ఓబయ్య, మేరువ ప్రసాద్, శ్రీరామదాసు వెంకట్, నాయకులు, ముస్లిం సోదరులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పింఛన్‌దారులపై బాబు పైశాచికత్వం

జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు పంజం సుకుమార్‌రెడ్డి



ఓబులవారిపల్లె : వృద్ధులు, దివ్యాంగులకు వలంటీర్లు పింఛన్ పంపిణీ చేయడం ఇష్టంలేని చంద్రబాబునాయుడు తన మనుష్యుల ద్వారా ఈసీకి ఫిర్యాదు చేయించి తన పైశాచికత్వాన్ని ప్రదర్శించాడని జిల్లా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు పంజం సుకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జగన్ పాలనలో ఇంటి వద్దే పింఛన్ అందుకునే పింఛన్ లబ్ధిదారులకు ప్రతిపక్షనేత దుష్ట రాజకీయాలతో సచివాలయాల వద్ద పడిగాపులు కాయాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. దీంతో పింఛన్‌ల కోసం వచ్చిన పలువురు వృద్ధులు మృతి చెందగా మరికొందరు గాయాలపాలయ్యారని చెప్పారు. ఇందుకు కారణమైన వారికి రాబోయే ఎన్నికల్లో పింఛన్‌దారులు, ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని తెలియజేశారు. పొరపాటున చంద్రబాబు అధికారంలోకి వస్తే పథకాలు టీడీపీ నాయకులకే అందిస్తారని ప్రజలు జాగ్రత్తగా ఆలోచించి ఓటు వేయాలని సూచించారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రానికి మరోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు.

పకడ్బందీగా మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్


రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతున్న రిటర్నింగ్ అధికారి మోహన్‌రావు

రాజంపేట : నియోజకవర్గంలో అన్ని రాజకీయ పార్టీలు మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్‌ను పకడ్బందీగా అమలుచేయాలని రాజంపేట రిటర్నింగ్ ఆఫీసర్ మోహన్‌రావు స్పష్టం చేశారు. గురువారం సబ్ కలెక్టరేట్‌లోని ఆర్డీఓ చాంబర్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం నియమ నిబంధనలు ప్రతి ఒక్కరు పాటించాల్సిందేన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు చట్టపరమైన చర్యలు ఎదురుకోవాల్సి ఉంటుందన్నారు. అందువల్ల రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులు కానీ, పార్టీల ప్రతినిధులు మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్‌పై అవగాహన కల్పించుకోవాలన్నారు. వాహనాల అనుమతి, ఇంటింటి ప్రచారం, లౌడు స్పీకరు, నామినేషన్ ప్రక్రియల గురించి ఇప్పటికే రాజకీయ పార్టీలకు తెలియజేస్తున్నామన్నారు. గత ఎన్నికల్లో తక్కువ ఓటింగ్ శాతం నమోదైన పోలింగ్ కేంద్రాలలో ఓటింగ్‌పై అవగాహన సదస్సును నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

స్వార్థ రాజకీయాలకు పింఛన్‌దారులను బలిచేయవద్దు

రాయచోటి అర్బన్ : పింఛన్ లబ్ధిదారులను టీడీపీ నేతలు తమ స్వార్థ రాజకీయాలకు బలిచేయడం తగదని సీపీఐ రాయచోటి ఏరియా కమిటీ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు అన్నారు. గురువారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సచివాలయం సిబ్బంది ఉన్నప్పటికీ దివ్యాంగులు, వితంతువులు, వృద్ధాప్య పింఛన్‌దారులను మండుటెండల్లో సచివాలయాల చుట్టు తిప్పేలా చేయించడం దారుణమన్నారు. ఎండల్లో సచివాలయానికి విచ్చేస్తున్న వృద్ధులు వడదెబ్బకు గురవుతున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. దివ్యాంగులు, కిడ్నీ వ్యాధిగ్రస్తులు, వితంతువులకు ఇంటివద్దకే వెళ్లి పింఛన్ ఇవ్వాలని ఎన్నికల సంఘం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ ప్రభుత్వ అధికారులు పాటించకపోవడం తగదన్నారు. టీడీపీ నీచ రాజకీయాలకు 80 సంవత్సరాల వృద్ధురాలు రాజమ్మ వడదెబ్బకు గురై చనిపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా అధికారులు ఇళ్ల వద్దకే వెళ్లి పింఛన్ అందించేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో డీహెచ్‌పీఎస్ జిల్లానేత సుధీర్‌కుమార్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి జక్కల వెంకటేష్, సీపీఐ సీనియర్ నేత వెంకటేశులు పాల్గొన్నారు.

సంక్షేమ విప్లవం జగన్‌తోనే సాధ్యం

- టీడీపీ అధికారంలోకి వస్తే సంక్షేమం అందదు
- అభివృద్ధి కోసం వైఎస్ జగన్‌ను మరోమారు సీఎంను చేసుకుందాం
- చిన్నమండెం మండలంలో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి


ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, దేవనాథరెడ్డిలు

చిన్నమండెం : జగన్ పాలనలో సంక్షేమ విప్లవం కొనసాగిందని, సంక్షేమం, అభివృద్ధి పనులు జగన్‌తోనే సాధ్యమని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. గురువారం చిన్నమండెం మండలంలో ఎన్నికల ప్రచారాన్ని కలిబండ గ్రామం నుంచి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ దేవనాథరెడ్డితో కలిసి ప్రారంభించారు. గ్రామంలోని పాలేటమ్మ, ఆంజనేయస్వామి వార్లకు పూజలు నిర్వహించి గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు అభిమానులు నడుమ ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభించారు. కలిబండ, పడమటికోన గ్రామ పంచాయతీల్లోని ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న ప్రభుత్వంలో జరిగిన మేలును వివరించారు. మరింత అభివృద్ధి, సంక్షేమం అందాలంటే జగన్‌ను మరోమారు ముఖ్యమంత్రిని చేయాలని, ఫ్యాను గుర్తుకు ఓట్లు వేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను మెజార్టీతో గెలిపించాలని శ్రీకాంత్‌రెడ్డి అభ్యర్థించారు.

వృద్ధులను ఏడిపిస్తున్న చంద్రబాబు

చంద్రబాబు కుట్రలతో పెన్షన్‌దారులము తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నమంటూ ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ దేవనాథరెడ్డిల ఎదుట వృద్ధులు ఆవేదనను వ్యక్తం చేశారు. పింఛన్ల పంపిణీలో టీడీపీ హయాం నాటి పరిస్థితులు మళ్లీ పునరావృతమయ్యాయని, సచివాలయాలకు వచ్చి మండుటెండలో ఇబ్బందులు పడుతున్నామని వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు వాపోయారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఇంటి వద్దనే పింఛన్ అందుకున్నామని, చంద్రబాబునాయుడు ఎన్నికల బూచి చూపి వలంటీర్లపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయించి వలంటీర్లను పింఛన్ పంపిణీకి దూరం చేయడంతో అవ్వాతాతలు, దివ్యాంగులు, వితంతువులు ఇలా 16 రకాల పింఛన్‌దారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామంటూ మండిపడ్డారు. టీడీపీ అధికారంలోకి సంక్షేమం ఆగిపోతుందంటూ ప్రజలకు శ్రీకాంత్‌రెడ్డి తెలియజేశారు.

నామినేటెడ్ పదువుల్లో బదుగులకు పెద్దపీట

బీసీలంటే బ్యాక్ బోన్ క్యాస్ట్ అని, బీసీలంటే వెనుకబడిన వర్గాలు కాదని, బీసీలంటే వెన్నెముక అని సీఎం జగన్ నిరూపించారని శ్రీకాంత్‌రెడ్డి, దేవనాథరెడ్డిలకు ఆయా గ్రామాల ప్రజలు తెలిపారు. మంత్రివర్గం, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నామినేటెడ్ పదవుల్లోనూ బీసీలకు అగ్రతాంబులం ఇచ్చారన్నారు. బీసీల హృదయాల్లో జగన్, జగన్ హృదయంలో బీసీలు, ఎస్సీలు ఉన్నారని శ్రీకాంత్‌రెడ్డి ఎదుట బీసీలు తమ ఆనందాన్ని వెలిబుచ్చారు. అలానే ఇచ్చిన మాట ప్రకారం తమకు (మహిళలకు) పథకాలు అందిస్తూ కుటుంబాల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచారని తమ మద్దతు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే అంటూ ఎమ్మెల్యే శ్రీకాంత్‌కి మహిళలు తెలియజేశారు. కార్యక్రమంలో మండల వైఎస్ఆర్‌సీపీ నాయకులు బాబురెడ్డి, నాగేశ్వారెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షులు గోవర్ధన్‌రెడ్డి, సర్పంచ్ జగన్నాథరెడ్డి, వెంకటరమణ, ఎంపీటీసీ గంగులయ్య, గురివిరెడ్డి, అశోక్‌రెడ్డి, ఆదిరెడ్డి, ఉపసర్పంచ్ రఘునాథ్, వైస్ ఎంపీపీ ఏజాజ్ అలీఖాన్, ఎంపీటీసీలు శ్యామ్, రమేష్, వెంకటప్పనాయుడు, రెడ్డప్ప, సర్పంచులు నజీర్ అహమ్మద్, ముసల్‌రెడ్డి, అఫ్రోజ్, దామోదర్, సుధాకర్, లక్ష్మిరెడ్డి, లోకేశ్వర రెడ్డి, మాజీ సర్పంచులు అమ్మాజీ, సలీం, మాజీ ఎంపీటీసీ వెంకట్రామిరెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ చుక్క అంజనప్ప, నాయకులు చారుల్లా, గౌస్‌సాబ్, జహీర్, బుర్హాన్‌ఖాన్, యహియాఖాన్, ఖదీర్, జావీద్ మహమ్మద్, జయశంకర్‌రెడ్డి, చంద్రారెడ్డి, మల్లికార్జున, విశ్వనాథ్, ఉప సర్పంచ్ సుదర్శన్, బాబు, కృష్ణయ్య, చలపతి, నరేష్‌నాయుడు, ఖాజామొహిద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రాల ఏర్పాటు పుణ్యకార్యం

రాయచోటి అర్బన్ : వేసవి దృష్ట్యా పట్టణంలో చలివేంద్రాల ఏర్పాటు చేయడం పుణ్య కార్యక్రమమని జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహమ్మద్‌ఖాన్ అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఆవరణలో పల్లా రఘుపతి ఆర్థిక సౌజన్యంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని జాయింట్ కలెక్టర్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో మరిన్ని చలివేంద్రాల ఏర్పాటు అవశ్యమన్నారు. దాతలు మరింతమంది ముందుకు వచ్చి పట్టణంలో చలివేంద్రాల ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ జయన్న, ఆసుపత్రి సూపరింటెండెంట్ డేవిడ్ సుకుమార్ వైద్యుడు మహేశ్వరరాజు, చౌడేశ్వరి దేవాలయం ధర్మకర్త మాద్యాపురం వెంకటేశ్వర్లుతో పాటు పలువురు పాల్గొన్నారు. అనంతరం నేతాజి సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యుడు బయారెడ్డి లాంఛనంగా ప్రారంభించారు.

విద్యుత్ వృథా కాకూడదు

సంబేపల్లె : ఒక యూనిట్ విద్యుత్ కూడా వృథా కాకూడదని ఉమ్మడి వైఎస్సార్ జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ రమణ అన్నారు.

గురువారం సంబేపల్లె మండల పరిధిలోని నారాయణరెడ్డిపల్లి, సంబేపల్లె సబ్ స్టేషన్‌లలో విద్యుత్ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టపడి పనిచేసి పనితీరు మెరుగుపరుచుకోవాలని సూచించారు. విధులలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. విద్యుత్ సమస్యలపై సకాలంలో స్పందించి సమస్యను పరిష్కరించి ప్రజలలో సంతృప్తికర స్థాయిని పెంచాలన్నారు. ట్రాన్స్‌ఫార్మర్లకు స్తంభాలకు అల్లుకున్న తీగలను, అడ్డువచ్చిన కొమ్మలను తొలగించి అంతరాయం లేని విద్యుత్ సరఫరా చేయాలన్నారు. విద్యుత్ చౌర్యాన్ని అరికట్టి ప్రతి యూనిట్ విద్యుత్‌ను వినియోగం మీటరు ద్వారా వినియోగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో రాయచోటి డివిజన్ ఈఈ చంద్రశేఖర్ రెడ్డి, డీఈ ఇంజనీర్, సంబేపల్లె, చిన్నమండెం ఏఈలు రాజశేఖర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శక్తి వనరులను పొదుపుగా వాడుదాం

సంబేపల్లె : శక్తి వనరులను దుర్వినియోగం చేయకుండా పొదుపుగా వాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సంబేపల్లె జెడ్పీహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయులు నరసింహారెడ్డి అన్నారు. గురువారం పాఠశాలలో ఎనర్జీ క్లబ్ ఆధ్వర్యంలో శక్తి వనరుల సద్వినియోగంపై విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి శక్తి వనరులను పొదుపుగా వాడడం అలవాటు చేసుకోవాలన్నారు. అనంతరం శక్తి వనరుల పరిరక్షణ– విద్యార్థుల పాత్ర అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో, విద్యుత్ పొదుపుపై నిర్వహించిన చిత్రలేఖన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి ఓబుల్ రెడ్డి, సైన్స్ ఉపాధ్యాయులు నబీరసూల్, ఉమాదేవి, విజయసారథిరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

వనరులను సక్రమంగా వినియోగించుకోవాలి

చిన్నమండెం : శక్తివనరులను సక్రమంగా వినియోగించుకోవాలని మల్లూరు జెడ్పీహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయుడు రెడ్డన్న అన్నారు. గురువారం స్థానిక పాఠశాలలో సేవ్ ఎర్త్ – సేవ్ ఎనర్జీ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి వీలైనంత ఎక్కువ చెట్లను పెంచాలన్నారు. విద్యుత్ ఆదా పద్ధతులను తెలియజేశారు. సేవ్ ఎనర్జీ కార్యక్రమంపై పిల్లలకు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మహా రాజశ్రీ రాజంపేట ప్రిన్సిపల్ సివిల్ జడ్జ్ : (సీనియర్ డివిజన్)
EP-45/2013 OS-185/2011
... DHR
Vs
... JDR
DHR, JDR పైన E.P. ... E.P. ... 02-05-2024వ తేదీకి ... 1/4 భాగం ...
SCHEDULE
Property situated at rajampet town and municipality 2nd ward of Ram Nagar seg 2 near D.No.2/106A in Sy.No.1054/2 an extent of 0.06 ½ cents.
East: vacant site of Shaik Jeelani Basha and others. West: Rastha North: Site of Shaik gulamjan South: Land of katamsetty Venkataiah. East - West :: Northern side 71 links Southern side 81 links North - South Eastern side 86 links Western side 85 links
DHR value 12,00,000-00 Market value - 14,00,000-00

